


## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : డిఆర్వో

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీకిరణ్ అధికారులను అదేశించారు. జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణపై గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధితశాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 25వ తేది నుంచి మే 4 వరకు జరిగే ఓపెన్ టెన్త్ పరీక్షలు, ఈనెల 25 నుంచి మే 3 వరకు జరిగే ఓపెన్ ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధశాఖలకు విధులను కేటాయించడం జరిగిందన్నారు. విద్య, రెవెన్యూ, పోలీసు, మెడికల్,అర్టీసి,విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓపెన్ టెన్త్ 5 పరీక్ష కేంద్రాల ద్వారా 743 మంది, ఇంటర్ 6 పరీక్ష కేంద్రాల ద్వారా 1122 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించడం జరిగిందన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. సమావేశంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్, విద్యుత్ ఇంచార్జి ఎస్ఈ మహేష్‌కుమార్, జిల్లా ఇంటర్ అధికారి సూర్యప్రకాష్ పాల్గొన్నారు

## అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలి

**బెజ్జ ంకి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**వీరాపూర్, తోటపల్లి గ్రామాల మధ్యగల కెనాల్ కాలువ నుంచి టిప్పర్ల సహాయంతో అక్రమంగా మట్టి తరలింపును అడ్డుకోవాలని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీ ల్దార్ విజయప్రకాష్‌రావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు శానగొండ శ్రవణ్, నాయకులు వెంకటేశ్వరరావు, మెట్ట నాగరాజు, మాంకాలి ప్రవీణ్‌లె మా ట్లాడుతూ కెనాల్ కాలువ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అభివృద్ధి పనుల పేరుతో అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఖజానకు గండికొడుతున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే లక్ష్మీపూర్ నుంచి ఎల్లంపల్లి వరకు అనుసంధానంగా రోడ్డును ఏర్పాటు చేసేందుకు మట్టిని తరలిస్తున్నామని చెబుతున్న నాయకులు లక్ష్మీపూర్ గ్రామంలో పలువురి ఇళ్ల వద్దకు ఏ విధంగా మట్టిని రవాణా చేస్తున్నారో తెలుపాలని డిమాండ్ చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవడంతో పాటు మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆత్మీయ సమ్మేళనాలతో

# గులాబీ శ్రేణుల్లో నయా జోష్

### సమ్మేళనలలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి .. జన నీరాజనం



రాఘవాపూర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు (ఫైల్)

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఅర్ ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న బిఅర్ఎస్ ఆత్మీయ సమ్మేళనలతో గులాబీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపుతుంది. అత్మీయ సమ్మేళనాలలో బిఅర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు రైతులకు, పేదలకు, మహిళల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు, ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రజలకు వివరిస్తున్నారు. బిఅర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న సిద్దిపేట అత్మీయ సమ్మేళనలతో ప్రజల్లో మరింత చెరవుతుంది. ఆత్మీయ సమ్మేళనాలలో మంత్రి హరీష్‌రావు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రధానంగా సిద్దిపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అత్మీయ సమ్మేళనాలకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, బిఅర్ఎస్‌వి, బిఅర్ఎస్ యువజన విభాగం నాయకులు బైక్ ర్యాలీలతో మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం పలుకుతున్నారు. నంగునూర్ మండల కేంద్రంలోని నల్లపోచమ్మ దేవాలయం సమీపంలో నారాయణరావుపేట మండల పరిధిలోని బుగ్గరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, సిద్దిపేట అర్బన్ మండల అత్మీయ సమ్మేళనం మిట్టపల్లి గ్రామంలో నిర్వహించిన అత్మీయ సమ్మేళనాలకు చక్కటి స్పందన లభించింది. ఒక్కొకక్క అత్మీయ సమ్మేళనానికి 10 వేల నుంచి 12 వేల వరకు హాజరై విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సహం నెలకొంది. ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో గత ఎన్నికల మెజార్టీ రికార్డులఉ బద్దలై భారీ మెజార్టీ రావడం ఖాయమని బిఅర్ఎస్ శ్రేణులు ధీమాలో ఉన్నారు. ఆత్మీయ సమ్మేళనాలలో మంత్రి హరీష్‌రావు ప్రజల అధారాభిమానులు చూసి ప్రసంగంలో బావోద్వేగానికి గురై మాట్లాడారు. మిట్టపల్లిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో నాంచారుపల్లికి చెందిన మైత్రి అనే అమ్మాయి సోది చెబుతాన్నమ్మ..సోది చెబుతా..ఉన్నది ఉన్నట్లు చెబుతా లేనిది లేనట్లు చెబుతానంటూ సిఎం కెసిఅర్ ప్రధాని అవుతారని మంత్రి హరీస్‌రావు సిఎం అవుతారని ఆత్మీయ సమ్మేళనంలో సోది చెప్పడంతో సభికులు నినాదాలు హోరెత్తించారు. చిన్నకోడూరు, సిద్దిపేట పట్టణ ఆత్మీయ సమే ్మళనాలు విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ఉవ్విళ్లురుతున్నారు. ఈనెల 25న సిద్దిపేట నియోజకవర్గ స్థాయి మినీ ప్లీనరి సమావేశం కనివిని ఎరగని రీతిలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకున్న నేపథ్యంలో బిఅర్ఎస్ పార్టీ అత్మీయ సమ్మేళనాలు పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నాయి. బిఅర్ఎస్ కంచుకోటగా పేరున్న సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా మంత్రి హరీష్‌రావు తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారు. మొత్తం మీద సిద్దిపేట నియోజకవర్గంలో బిఅర్ఎస్ అత్మీయ సమ్మేళానాలకు ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుందని చెప్పక తప్పదు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్న అధికారులు

## మన ఊరు మన బడి పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

### కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచన

**మెదక్ అర్బన్, ఏప్రిల్20 ప్రభాతవార్త:** మన ఊరు మన బడి క్రింద 30 లక్షల లోపు చేపట్టిన పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేసేలా అంకితభావంతో పని చేయాలని, అదేవిధంగా 30 లక్షల పైబడి చేపట్టిన పనులను కూడా పరుగులు పెట్టించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి మండల వారీగా పాఠశాలల్లో వివిధ కాంపోనెంట్‌ల క్రింద చేపట్టిన నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొతర లేదని, చేసిన పనులకు సంబంధించి వెంటనే ఎంబీ రికార్డు చేసి, ఎఫ్‌టీవో పోర్టల్‌లో నమోదు చేసి డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లకు అవగాహన, ధైర్యం, భరోసా కల్పించి వర్షాకాలం నాటికి పనులు పూర్తయ్యేలా కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. 30 లక్షల నుండి కోటి రూపాయల లోపు పనులకు టెండర్లు రాని ప్రాంతంలో పాఠశాల నిర్వహణ కమిటీలో తీర్మాణం చేసి నామినేషన్ పద్ధతిన వెంటనే పనులు చేపట్టాలన్నారు. కోటి రూపాయలకు పైగా పనులుండి టెండర్లు రాని వాటికి సంబంధిత శాసన సభ్యుల సహకారంతో కాంట్రాక్టర్లు పాల్గొని పనులు చేపట్టేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి చేపట్టవలసిన పనులు, వాటి అంచనా, కాల వ్యవధి వంటి వివరాలు తెలిపి పనులు శరవేగంగతో పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎస్ఎంసీ, సర్పంచులు ముందుకు రాని పక్షంలో తమ వద్ద ఉన్న కాంట్రాక్టర్ల ద్వారా వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదనపు తరగతి గదులు మంజూరైన దగ్గర వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సాంకేతిక అనుమతులు లేని వాటికి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు. నిర్మాణాలు పూర్తయి రంగుల వేసిన వాటికి ఎంబీ రికార్డు చేయాలని, ఇటీవల పూర్తయిన నిర్మాణల జాబితాను పెయింటింగ్ ఏజెన్సీకి అందజేసి ఒప్పందం ప్రకారం పెయింటింగ్ వేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమలో అలసత్వం ప్రదర్శించిన పూర్తి బాధ్యత వహించవలసి ఉటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, పంచాయితీరజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, నీటిపారుదల ఈఈ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### -పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, ఏప్రిల్20 ప్రభాతవార్త:** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని మస్జిద్ ఈ బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం దేవుడిని ఆరాధిస్తూ దైవచింతనలో ఉంటారని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**కొల్చారం, ఏప్రిల్20 ప్రభాతవార్త:** మెదక్ రూరల్ సర్కిల్ పరిధిలోని కొల్చారం పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించి ఫైళ్లను, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి సిబ్బంది పోలీస్ స్టేషన్‌లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని, అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన పోలీస్ వ్యవస్థ ఉందని, ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత ఉంటుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ సీసీ కెమెరాల టెక్నాలజీ ద్వారా ప్రజలకు మిరంత దగ్గరై సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఆ ప్రదేశంలో నేరాలు ప్రభావితంగా నిరోధించగలమని, నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తు చేధనకు దోహదపడే సీసీ కెమెరాలను నేను సైతం కార్యక్రమాల ద్వారా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలే ఏర్పాటులో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములుగా చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి 5 ఎస్ విధానాన్ని అమలు పోలీస్ స్టేషన్‌లో అమలు చేయాలని సూచించారు. సిబ్బంది ఎప్పుడు ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి వీలవుతుందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది యొక్క పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జైపాల్ ముదిరాజ్

**పటాన్‌చెరు, ఏప్రిల్20 ప్రభాతవార్త:** పటాన్‌చెరు పట్టణంలోని జేపీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, పటాన్‌చెరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు జైపాల్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రమణ, మతిన్, అమరేందర్, పద్మభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాలను అందజేసిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, ఏప్రిల్20 ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం జరుపుకునే రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా బుధవారం సాయంత్రం శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామంలోని మసీదులో ప్రముఖ వ్యాపారవేత్త, కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లింలతో పాటు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు తానే దగ్గరుండి అక్కడే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా మండలంలోని వివిధ గ్రామాల్లో కల్లూరి కీర్తన హనుమంతరావు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. రంజాన్ పర్వదిన వేడుకల్లో కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులో ప్రతిఒక్కరూ పాల్గొనడం సంతోషకరంగా ఉందని, ఆయన అభిప్రాయపడ్డారు. మండలంలోని ముస్లిం సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో మేము కూడా భాగస్వాములం అవుతూ ముస్లింలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హనుమంతరావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి బాలమణి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు దశరథ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, నాయకులు పాపయ్యాచారి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



రంజాన్ తోఫాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, హరికృష్ణ, హనుమంతరావు

## సేవా కార్యక్రమాలకు సిద్దిపేట నిలయం

### బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలకు సిద్దిపేట నిలయంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సిద్దిపేట ఫౌండేషన్ అధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మిలన్ గార్డెన్‌లో నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి మాట్లాడారు. సిద్దిపేట నేలలో పుట్టిన సాదత్ నజీర్ విదేశాల్లో అంటూ కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్న పుట్టిన గడ్డకు సేవలందించడం గొప్ప విషయమన్నారు. సిద్దిపేట ఫౌండేషన్ స్థాపించిన సాదత్ నజీర్ సిద్దిపేటలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అనేక చోట్ల సేవ కార్యక్రమాలను విస్తరించి పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఫౌండేషన్ సమన్వయకర్త లయిక్, కో-అప్షన్ నెంబర్ నయిద్, బిఅర్ఎస్ నాయకులు ఫయాజ్, మోయిజ్, చంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

## పేదల గుడిసెలను పరిశీలించిన మల్లారెడ్డి

**కొమురవెల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ శివారులో సర్వేనంబర్ 213/ఏలో పేద ప్రజలు వేసిన గుడిసెలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ వేములవాడ ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. ఐనాపూర్, రసూల్‌బాద్ గ్రామాలకు చెందిన నిరుపేదలు 86 మంది గత ప్రభుత్వాలు పట్టా సర్టిఫికెట్ ఇచ్చి భూమి చూపెట్టినప్పటికీ పేదలకు హద్దులు పెట్టి ఇవ్వలేదని దానిని అసరాగా తీసుకొని గత పట్టాదారుల ధరణిలో దొంగ పట్టా చేసుకొని పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడి తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గతంలో పట్టాలు ఇచ్చిన వారికి హద్దులు పెట్టి ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు.ఈ భూ పోరాట కేంద్రానికి భగత్‌సింగ్ నగరంగా నామకరణం చేశారు. కార్యక్రమంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండ కింద అరుణ్‌కుమార్, ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, నాయకులు విజయ పుల్లంపల్లి నరసవ్వ, పద ్మ, రేణుక, సాయిబాబా, సుమలత తదితరులు పాల్గొన్నారు.



